జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 27 ఏప్రిల్ 2026 పేజీలు : 14



2 లో..

పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

# ధాన్యం కొనుగోలు కేంద్రాల
# ఆకస్మిక తనిఖీ

**నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి**

**కొనుగోలు చేసిన ధన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

సరైన నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న జి. చెన్నారం, ఎస్. ఎల్. బి. సి మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదే విధంగా లల్లాయిగూడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాలకు సౌకర్యం, ఇతర సౌకర్యాలను పరిశీలించారు.

2 లో..



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నాగారం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యారుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యను బోధించిన గురువులను పూల మాలలతో శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి స్మృతులను గుర్తు చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గురువులు లక్ష్మణమూర్తి శంభులింగం నాగయ్య వెంకన్న వాసు నహీం సుధారాణి యాకయ్య అంజయ్య పరుశరాములు విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.



**వాసవి మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ**

# సంతోషాలతో ఉండాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

వాసవి మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్‌లోని రామకోటి స్థూప దేవాలయం మరియు గాంధీ పార్క్‌లో ఘనంగా నిర్వహించిన వాసవి మాత జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుపుకుంటున్న తొలి వాసవి మాత జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించడం విశేషమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బాసర, కాళేశ్వరం దేవాలయాలు మరియు ...మిగతా 2లో



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

## నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## కొనుగోలు చేసిన ధన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

సరైన నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న జి. చెన్నారం, ఎస్. ఎల్. బి. సి మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదే విధంగా లల్లాయిగూడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలను, తాలు, తరుగు, తేమ, తూకం, తూకం వేస్తే యంత్రాలు, రిజిస్టర్లు, అక్కడ ఏర్పాటు చేసిన నీడ, తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులతో పాటు, రైతులతో కలెక్టర్ మాట్లాడారు. తాలు, తరుగు వంటివి లేకుండా సరైన నాణ్యత ప్రమాణాలతో ధాన్యం వస్తే తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. నాణ్యత ఉన్నవి, లేనివి రెండు కలిపి మిల్లులకు పంపించవద్దని, వేరువేరుగా పంపించాలని సూచించారు. అలాగే ధాన్యం సేకరణలో మిల్లులకు పంపించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకోవాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

# పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

### 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 26,( ప్రజాజ్యోతి ):**

వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరం లో 10వ, తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.నేటికీ 25ఏళ్ళు గడిచి సిల్వర్ జూబ్లీ కావడం విశేషం. ఈ సందర్భంగాపూర్వ విద్యార్థులు ఆనందో త్సవాల నడుమ అలనాటి పాఠశాల రోజులలో చేసిన చిలిపి చేష్టలు, అల్లరి పనులు,మధురానుభూతులను గుర్తుచేసుకు న్నారు. చాలా రోజుల తర్వాత ఒకచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు స్నేహపూర్వకంగాపలకరించుకొని, గత స్మృతులలను గుర్తు చేసుకొని ప్రస్తుతం చేస్తున్న వృత్తి,కుటుంబ విషయాలను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,ఫిజికల్ డైరెక్టర్ మన్యం అంజిరెడ్డి, పూర్వ విద్యార్థులు తోపుచర్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మంగయాదగిరి, పాస్టర్ వేముల రాము, సామరాజు, వేముల లక్ష్మణ్, వేములరమేష్, మేడిమాలాకి , పుట్టల నాగయ్య,కోటవెంకన్న, సట్టు భాస్కర్,దైద గిరి, జే సైదులు,ఎం సునీత కవిత,భవాని, రేణుక, కలమ్మ, సైదులు, పండగ సైదులు,జి నాగారజు, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో కాంగ్రెస్ కఠిన నిర్ణయం -- సభ్యుడిపై సస్పెన్షన్

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):**

పట్టణంలో జరిగిన కాంగ్రెస్ అత్యవసర సమావేశంలో పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తించిన బండారు ప్రకాష్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ శాశ్వత సభ్యత్వం నుంచి తొలగిస్తూ సస్పెండ్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు సామ



మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహ రెడ్డి, దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, కౌన్సిలర్ రావుల జంగయ్య యాదవ్, సర్పంచ్ కాసుల అంజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

గోదావరి పుష్కరాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే, రామకోటి దేవాలయానికి 20 సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటూ, ధ్వజస్తంభం, మార్కెట్ యార్డ్ స్థలం 120 గజాలు మరియు దేవాలయ అభివృద్ధికి మరో 120 గజాలు అందజేసినట్లు చెప్పారు. గుడి ఎదుట పండ్ల మార్కెట్ ఏర్పాటు చేస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకున్నానని వివరించారు. పట్టణంలో రామాలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వచ్చే సంవత్సరం ఉత్తర ద్వార దర్శనం వరకు పూర్తి చేస్తామని తెలిపారు. గాంధీ పార్క్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన కుంకుమార్చన, అభిషేక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీ పార్క్‌లోని భవనాన్ని పునర్నిర్మించేందుకు పూర్తి సహకారం అందిస్తామని, ప్రస్తుతం బాట లేని సమస్యను పరిష్కరించి, డీఎంహెచ్ఓ కార్యాలయం మారిన వెంటనే రహదారి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా రామాలయం, ఆంజనేయస్వామి ఆలయం, బ్రహ్మంగారి గుట్టలోని శివాలయ అభివృద్ధి పనులను రూ.100 కోట్లతో రెండు నెలల్లో పూర్తి



చేస్తామని తెలిపారు. ప్రకాశం బజార్ వ్యాపారుల అభివృద్ధి కోసం ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని సమయాల్లో ప్రజలకు అండగా ఉంటానని మంత్రి స్పష్టం చేశారు. భక్తి, సేవ, అభివృద్ధి అనే మూడు అంశాలలో పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరుశురాం, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగొనిరమేష్, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,మాజీ జెడ్పిసి వంగూరు లక్ష్మయ్య, కార్పొరేటర్లు కవిత, పెరిక స్వాతి, ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు నాంపల్లి భాగ్య, నరసింహ, యమ మురళి, దైవాదినం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# వాసవీ మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు**

**కోదాడలో అధికారికంగా వాసవీ మాత జయంతి వేడుకలు**

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఆర్డీఓ**

**కోదాడ టౌన్,ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయంలో అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు, మంగళ పుష్ప నీరాజనాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు వంగవీటి రామారావు లు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశు ్యలకు సముచిత స్థానం కల్పించడమే కాకుండా, అమ్మవారి జయంతిని అధికారికంగా నిర్వహించి గౌరవించిందని కొనియాడారు. ఆర్డీఓ సూర్యనారాయణ ప్రభుత్వ పక్షాన పట్టువస్త్రాలు సమర్పించగా, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ హిందూ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రటరీ, టీడీపి జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జోష్నా, శ్రీధర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడటమే





లక్ష్యంగా అంతర్జాతీయ హిందూ ఫెడరేషన్ పనిచేస్తుందని, ఇందులో కులమతాలకు తావులేదని స్పష్టం చేశారు. అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాగుబండి వీరయ్య-భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి,ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, రంగనాథ్, ఎర్ర జ్యోతి, వశిష్ట, సరోజా, శ్రీనివాసరావు, ఈసీ మెంబర్స్ వెంకటరమణ, వినయ్, పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, సుధాకర్, లక్ష్మణరావు, సత్యనారాయణ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



# భక్తి భావంతో ప్రారంభమైన వాసవి అమ్మవారి ఆలయ నిర్మాణం

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

**తుంగతుర్తి, ఏప్రిల్ 26,(ప్రజా జ్యోతి):**

ఆర్య వైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణంలో ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సదాచార్ ట్రస్ట్ చైర్మన్ వాసవి మాత ట్రస్ట్ సభ్యులు ఈగ దయాకర్ గుప్త అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్మించనున్న వాసవి మాత ఆలయం సమేత నగేశ్వర స్వామి, విఘ్నేశ్వరుడు ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. వేద పండితుల మధ్య మంత్రోచ్చారణలతో వాసవి మాత భూమి పూజ కార్యక్రమాన్ని మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ...వాసవి మాత ఆశీస్సులతో, భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. వాసవి మాత ఆలయ నిర్మాణంలో రాష్ట్ర, జిల్లా, మండల ,నియోజకవర్గం ఆర్యవైశ్యులు ప్రత్యేకంగా ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఇప్పటి వరకు ఆలయ నిర్మాణంలో ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యేంతవరకు ప్రతి ఒక్కరు ఐకమత్యంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న, సీనియర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఓరుగంటి అంతయ్య,తాటికొండ సీతయ్య,





పాలవరపు సంతోష్, ఈగ లక్ష్మయ్య, చెర్విరాల మల్లయ్య, బుద్దా వీరన్న, మాశెట్టి వెంకన్న, గోపారపు సత్యనారాయణ, గుండా శ్రీనివాస్, బండారు నాగన్న, ఓరుగంటి సూర్య ప్రకాష్ ఓరుగంటి అశోక్, ఓరుగంటి సుభాష్, ఓరిగంటి శ్రీను, తల్లాడ చుక్కయ్య, ఈగ సోమయ్య, రామ నరసయ్య, తాళ్ల పెల్లి సత్యనారాయణ, బ్రహ్మాండపల్లి సోమయ్య , వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్ తెలుగుజాతికి గర్వకారణం

**అభివృద్ధి ప్రదాతకు అంతర్జాతీయ గుర్తింపు**

**పసుపు జెండాను ఎవరూ అంతం చేయలేరు**

**కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేయాలి**

**టిడిపి జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగూరు జోష్ణ**

**కోదాడ టౌన్,ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు 'ఎకనామిక్ టైమ్స్' సంస్థ నుండి 'బిజినెస్



బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు దక్కడం ప్రతి తెలుగు బిడ్డకు గర్వకారణమని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగూరు జోష్ణ శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం కోదాడలో సీనియర్ మాజీ రాష్ట్ర నాయకులు ముత్తినేనీ సైదేశ్వరరావు ఆహ్వానం మేరకు వారి నివాసంలో టిడిపి నాయకులతో కలిసి జరిగిన సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, అద్భుతమైన విజన్ ఉన్న అడ్మినిస్ట్రేటర్‌గా ప్రపంచం గుర్తించిందని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన వేసిన హైటెక్ సిటీ పునాదుల నుంచి నేడు మనం చూస్తున్న



ఐటీ, ఏఐ, క్వాంటం టెక్నాలజీ వరకు ఆయన ఆలోచనా విధానమే యువతకు ఉపాధి బాటలు వేసిందని స్పష్టం చేశారు. ?రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే అరుదైన నాయకుడు చంద్రబాబు అని, అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోనైనా, విభజిత ఆంధ్రప్రదేశ్‌లోనైనా సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆయన ముందుంటారని తెలిపారు. తెలంగాణ గడ్డపై ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీని అంతం చేయడం ఎవరి తరము కాదని, రాబోయే రోజుల్లో పార్టీ ఒక నిర్ణయాత్మక శక్తిగా ఎదగబోతుందని ధీమా వ్యక్తం చేశారు. సంస్థాగత నిర్మాణం చాలా బలంగా సాగుతోందని, నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేసి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఆమెను శాలువా, పూల బొకే లతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో నాయకులు కట్టా సతీష్, గుండు నాగేశ్వరరావు, వనపర్తి నాగేశ్వరరావు, చావా హరినాథ్, పొందూరి వెంగల్ రావు, శ్రీ వాత్సవ్, బాబా తదితరులు పాల్గొన్నారు.



# జిపి భవనాలు సమస్యల పరిష్కార కేంద్రాలు కావాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## సీత్యాతండా నూతన జిపి భవనం ప్రారంభం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ మండల సీత్యాతండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ తో





కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేసేందుకు ప్రజాప్రతినిధులు ప్రయత్నించాలన్నారు. గ్రామ సర్పంచ్ ధనావత్ రవి నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజారంజకమైన పాలన చేస్తూ మన్ననలు పొందాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల సేవకు గుర్తింపు మళ్లీ కీలక బాధ్యతలు చేపట్టిన అంకురీ నర్సింహ

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 26,(ప్రజాజ్యోతి):**

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెండోసారి నియమించడంపై అంకురీ నర్సింహ పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శులు తూటుపల్లి రవి కుమార్, కొప్పు భాష తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుంచే పార్టీకి అంకితభావంతో పని చేస్తున్నానని, గత 30 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా రాష్ట్రంలోని ప్రతి గ్రామం, దళిత వాడల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు పాత్ర పోషిస్తానని అంకురీ నర్సింహ స్పష్టం చేశారు.



# హెల్మెట్ లేకపోతే చలాన్ తప్పదు!

## - చౌటుప్పల్‌లో పోలీసుల స్పెషల్ డ్రైవ్

## నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల సీజ్: ఎస్సైలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి):**

ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ వాహనాలు నడిపే వారిపై చౌటుప్పల్ పోలీసులు కఠిన చర్యలకు దిగారు. ఆదివారం పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ఎస్సైలు ఉపేందర్ రెడ్డి, అజయ్ భార్గవ్ తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిస్తున్న పలువురు రైడర్లను ఆపి వారి పత్రాలు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న వారిపై అక్కడికక్కడే చలాన్లు విధించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, బీమా పత్రాలు లేకపోవడం వంటి ఉల్లంఘనలపై కూడా పోలీసులు చర్యలు తీసుకున్నారు. కొందరికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ, రోడ్డు భద్రతపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది జరిమానాలకు భయపడి



కాకుండా ప్రాణ రక్షణ కోసం అనుసరించాల్సిన నిబంధన అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు ప్రధాన కారణమవుతున్నాయని, హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద తీవ్రత తగ్గుతుందని వివరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, పదేపదే తప్పు చేసే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్డు భద్రతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ జానయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి



**తుంగతుర్తి, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్బగాని వెంకన్న - రాణి దంపతుల కుమారుడు అజయ్ కుమార్ వివాహ మహోత్సవం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నూతన వధూవరులు అజయ్ కుమార్ - లక్ష్మీ తేజస్విని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపుతూ వారి జీవితంలో సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య తో పాటు పార్టీ నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త జంటకు ఆశీస్సులు అందించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**హాలియా,ఏప్రిల్26(ప్రజా జ్యోతి)**

పదో తరగతిలో కలసి చదువుకున్న విద్యార్థులంతా 32 ఏళ్ల తర్వాత ఒకచోట చేరి సందడి చేశారు. ఆదివారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా 1993 - 94 బ్యాచ్ విద్యార్థులు విశ్రాంతి భవనంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ విద్యను అభ్యసించిన తరగతి గదులకు వెళ్ళిన దృశ్యం అందరిని ఆకట్టుకుంది. ఆ రోజుల్లో తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. తమ మధ్య లేని గురువులను సహా విద్యార్థులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురైనారు. విద్యను అభ్యసించిన పాఠశాలకు రూ. 12 వేల రూపాయలతో బీరువాను బహుకరించారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గూండా కృష్ణమూర్తి, ఆనాటి ప్రధానోపాధ్యాయులు జవ్వాజి వెంకటేశం, నారాయణరెడ్డి, నరసింహారావు, సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రావు, వెంకట రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ రామ్ రెడ్డి, పూర్వ విద్యార్థులు వేణుగోపాల్ రెడ్డి, వగ్ర రామాంజిరెడ్డి, బందిలి చిన్న సైదులు, మహమ్మద్ షర్ఫుద్దీన్, రావుల సత్యం, షేక్ జలీల్, కృష్ణ, షేక్ నసీరుద్దీన్, శేఖర్ రాజు, రాము, నల్లగొండ ఏడుకొండలు, శ్రీనివాస చారి, వెంకటయ్య, బలరాం నాయక్, వరలక్ష్మి, శ్రీదేవి, లీలావతి, సంధ్య, సైదమ్మ, లక్ష్మి, మధుశ్రీ, భారతి, శాంతి, పద్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# స్వీయ గణనలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా,ఏప్రిల్26(ప్రజా జ్యోతి)**

జనగణన 2027 లో భాగంగా హాలియా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హాలియా పట్టణంలో తన నివాసంలో జనగణన పోర్టల్ ద్వారా సంబంధిత అధికారులు స్వీయ నమోదు వివరాలు ప్రాముఖ్యతను వివరించారు.స్వీయ గణన కార్యక్రమంను చైర్మన్ స్వయంగా తన వివరాలను నమోదు చేసి ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ గణనలో ప్రతి కుటుంబం తమ గృహానికి సంబంధించిన వివరాలను స్వయంగా ఆన్లైన్ ద్వారా ఫోన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఇది సులభమైన సురక్షితమైన పారదర్శకమైన విధానమని పేర్కొన్నారు.స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు 15 రోజులపాటు కొనసాగుతుందన్నారు.గృహ యజమానులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్దేశిత గడువులోగా స్వీయ నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు.

# ఎన్యుమరేటర్లకు సెన్సెస్ కిట్లు పంపిణీ

**ఆలేరు, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లో రెండవ విడత శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా సెన్సెస్ చార్జి ఆఫీసర్, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు గారు శిక్షణకు హాజరైన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సెన్సెస్ మెటీరియల్, కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్యుమరేటర్లు ఎంతో శ్రద్ధతో హౌస్ లిస్టింగ్ నిర్వహించాలని, సరైన విధంగా ఇళ్ల గణన చేపడితే భవిష్యత్ తరాలకు, ప్రభుత్వ ప్రణాళికలకు న్యాయం చేసిన వారవుతారని పేర్కొన్నారు.మే 11 నుండి ప్రారంభం కానున్న తదుపరి కార్యక్రమాలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు దూడల వెంకటేష్, తిరుపతిరెడ్డి, ఏఎస్ఓ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ భవాని, ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, సయ్యద్, అనూష, అఖిల, సుచరిత, ఆంజనేయులు, బాలలత, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కంకర రోడ్డుపై.. కష్టాల ప్రయాణం తృటిలో తప్పిన పెను ప్రమాదం

నాంపల్లి, ఏప్రిల్ ,26(ప్రజా జ్యోతి): కొత్త బీటీ రోడ్ల కోసం పాత రోడ్లను తవ్వి కంకర పరచి నెలలు, ఏళ్లుగా వదిలేయడంతో ప్రయాణం నరకంగా మారింది.నాంపల్లి మండల కేంద్రం నుంచి కొండమల్లేపల్లి వరకు నిర్మించే బీటీ డబుల్ రోడ్ పనులు నిలిపోవడం వలన నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదివారం నాంపల్లి ,తిరుమలగిరి మధ్యలో ఒక కారు ప్రమాదానికి గురికావడం జరిగింది..త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. రోడ్డుపై తేలిన కంకర రాళ్ల వల్ల ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు అదుపుతప్పి ప్రమాదానికి గురవుతున్నాయి. రాత్రి వేళల్లో రాళ్లు కనిపించక వాహనదారులు, పాదచారులు గాయాల పాలవుతున్నారు. అదేవిధంగా దట్టమైన దుమ్ము ధూళి కారణంగా శ్వాస కోస వ్యాధుల బారిన పడుతున్నారు. గర్భిణీలు, రోగులు ఆసుపత్రులకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. కంకర రాళ్ల వల్ల టైర్లు పాడవడం వాహనాలు తరచూ మరమ్మత్తులకు గురి కావడం జరుగుతుంది.కంకర ఉండటం ద్వారా ఈ మార్గంలో నిత్యం కష్టాల



ప్రయాణం. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ చూపి రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలనీ వాహనాదరులు ,ప్రజలు కోరుతున్నారు.

# వాసవి మాత జయంతిని అధికారిక ఉత్సవం

**ఆలేరు, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పట్టణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం వాసవి మాత జయంతిని అధికారిక ఉత్సవంగా ప్రకటించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు, కొలనుపాక వార్డు మెంబర్ నాగబండి మధుసూదన్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి గారు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా వాసవి మాత జయంతిని అధికారిక ఉత్సవంగా ప్రకటించి వైశ్యుల మనసును గెలుచుకున్నారని అన్నారు. దీనికి వైశ్య సమాజం ఆయనకు రుణపడి ఉందని




తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సముద్రాల సత్యం, సంఘం నాయకులు చోళ్ళేటి ప్రకాష్, గందె అంజయ్య, సముద్రాల శ్రీనివాస్ (ఆయిల్), పొద్దుటూరి ఉపేందర్, మంచన మల్లేశం, బెలిదే కాశినాథ్, మంతపురి వెంకటేష్, తోట ప్రశాంత్, సరాబ్ లక్ష్మణ్, సముద్రాల రవి, నాగబండి నాగేందర్, చోళ్ళేటి రాజేష్, చోళ్ళేటి నాగయ్య, బెలిదే సంతోష్, గోరెంటి ఉపేందర్, పద్మ ప్రవీణ్, బచ్చు మణికంఠ తదితరులు మరియు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా బాటసారులకు మజ్జిగ పంపిణీ

**ఆలేరు, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో బస్టాండ్ ప్రాగాణములో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కస్తూరి సాయికృష్ణ సహకారంతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఐడియా శ్రీను, ప్రముఖ ఆధ్యాత్మికుడు వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, వాసవి మాత జయంతి రోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి, కార్యదర్శి మంచాన మల్లేష్, అయిత వెంకటేష్, పొద్దుటూరి కుమార్, అయిల్ శ్రీను, చోలేటి నాగయ్య, బెలిదే సంతోష్, అయిత నాగరాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# గౌస్‌కొండలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)**

మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు



మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా కేంద్రానికి ధాన్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం సరైన మద్దతు ధర అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకిటి బాల్‌రెడ్డి, డైరెక్టర్ కుక్క దానయ్య, మర్రి పాండు రెడ్డి, వాకిటి నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగాల శంకర్, మర్రి మల్లారెడ్డి, దోసపాటి అంజయ్య, రవి, కందడి గోవర్ధన్ రెడ్డి, దుబ్బాక శంకర్, శ్రీశైలం, చెక్క వెంకటేష్, కందుకూరి బాల్‌రాజు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో వాసవి మాత ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలి





## స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి

నల్గొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): జిల్లా అభివృద్ధిలో వాసవి మాత ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి అన్నారు. వాసవి మాత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన వాసవీ మాత జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వాసవి మాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాసవి మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి శాఖ అధికారి మహమ్మద్ అక్బర్ ఆలీ, కలెక్టర్ కార్యాలయ సూపరింటిండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చడమే ధ్యేయం

## నూతన బోర్ పాయింట్ పరిశీలన

## సర్పంచ్ లపంగి నర్సింహా

మర్రిగూడ, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ):మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసుల చిరకాల మంచినీటి సమస్యను పరిష్కరించే దిశగా గ్రామ పంచాయతీ యంత్రాంగం చర్యలు



చేపట్టింది. కాలనీలో నెలకొన్న మంచినీటి ఎద్దడిని తొలగించే లక్ష్యంతో,నూతనంగా బోర్ వేయడానికి అనువైన స్థలాన్ని సర్పంచ్ లపంగి నర్సింహా ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ప్రజల కనీస అవసరాలను తీర్చడమే మా ప్రధాన బాధ్యత.ముఖ్యంగా వేసవి కాలంలో ఎస్సీ కాలనీ ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,ఈ కొత్త బోర్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం.సాంకేతిక పరిశీలన అనంతరం వెంటనే పనులను ప్రారంభించి,యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు నీటి సౌకర్యం కల్పిస్తాం అని తెలిపారు.?గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆయన వెంట హైడ్రోజాలోజిస్ట్ ఏపూరి వెంకటేశం,వార్డు సభ్యులు లపంగి మహేందర్,కొండ గిరి తదితరులు ఉన్నారు.

# మురుగునీటి వివాదం... కేసు నమోదు

**ఆలేరు, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందిని అడ్డుకున్న ఘటనలో గ్రామస్తుడు బాల్ద వెంకటేశ్ పై ఆదివారం కేసు నమోదు అయింది. ఎస్సై డి. అశోక్ తెలిపిన కథనం ప్రకారం మండల కేంద్రం నుంచి వర్టూరుకి వెళ్లే ప్రధాన రహదారిపై ఇంటి నుంచి మురుగునీరు రోడ్డుపైకి వదలడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై పంచాయతీ సెక్రటరీ సంతోష్ సిబ్బందితో కలిసి మురుగునీటిని తొలగించే ప్రయత్నం చేయగా, బాల్ద వెంకటేశ్ వారిని అడ్డుకుని దుర్భాషలాడి, బెదిరించాడని చెప్పారు. సెక్రటరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై వివరించారు.

# త్రిపురారం లో తెలంగాణ ఉద్యమకారుడు పల్లెబోయిన బిక్షం కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్:

**త్రిపురారం, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి )**

త్రిపురారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడుపల్లెబోయిన బిక్షం ఈరోజు అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



తెలియజేస్తూన్న త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ మజ్జిగపు వెంకట్ రెడ్డి అనుముల సుధాకర్ రెడ్డి జంగిలి శ్రీనివాస్ నగిరి వెంకన్న తాటికొండ తిరుపతయ్య బోస్క మహేష్ పల్లెబోయిన సైదులు బాతుకు నాగయ్య గంటా శేఖర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలి: సిఐటియు పిలుపు

**ఆలేరు, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):**

మే 1 ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో గోసంగి పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. కార్మిక హక్కుల కోసం జరిగిన పోరాటాల ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం సాధ్యమైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపరుస్తోందని విమర్శించారు. అలాగే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం పెంపు, కొత్త నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగారం వీరస్వామి, మంగళపల్లి చంద్రకళ, బొట్ల మైసయ్య, బుట్ట లక్ష్మీనరసింహ, పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీకి బండారు ప్రకాష్ రెడ్డి రాజీనామా

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డానని, ప్రతి సందర్భంలో పార్టీ విజయానికి తన వంతు కృషి చేశానని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఇటీవల తనను లక్ష్యంగా చేసుకుని సస్పెండ్ చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మున్సిపల్ ఎన్నికల్లో కోఆప్షన్ విషయంలో కూడా అనవసరంగా టార్గెట్ చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించకుండా పక్కన పెట్టడం బాధాకరమని పేర్కొంటూ, పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.



# బేగంపేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించండి : ఎమ్మెల్యేకు వినతి.

రాజాపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ) రాజపేట మండలంలోని బేగంపేట గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులు కేటాయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు పాలకవర్గం ఆదివారం వినతిపత్రం సమర్పించారు . గ్రామంలో అభివృద్ధి పనులు సాగాలంటే నిధులు చాలా అవసరమని సర్పంచ్ అనుష సుమన్ అన్నారు. ప్రజా సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే తమ గ్రామానికి నిధులు కేటాయించి గ్రామ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడీ కేంద్రం నిర్మించాల్సిన అవసరం ఎంతో ఉందని, అంగన్వాడి కేంద్రంలో సరైన సౌకర్యాలు లేక పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని సర్పంచి ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 70 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతుందని ఆమె వివరించారు. గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని సిసి రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారని, ఇదే విధంగా గ్రామంలో మహిళా సంఘాలు, మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్న బయట నుండి వచ్చే మహిళా అధికారులతో గ్రామ అభివృద్ధి గురించి చర్చించాలన్న చాలా ఇబ్బంది అవుతుందని తమకు ఒక కార్యాలయం కావాలని అందుకు మహిళా భవన్ నిర్మించాలని గ్రామ మహిళలు కోరుతున్నారని సర్పంచ్ అనుష సుమన్ వివరించారు. గ్రామంలో ఏది కొత్త కార్యక్రమం ప్రారంభిం చాలన్న గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న నిధులు చాలా ముఖ్యమని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తమ గ్రామ పరిస్థితిని అర్థం చేసుకొని తగినన్ని నిధులు కేటాయించాలని



స్థానిక సర్పంచ్ అనూష సుమన్ ఉపసర్పంచ్ బద్ద మధుసూదన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉపసర్పంచ్ లను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువాలతో సత్కరించి, గ్రామ అభివృద్ధికి సహకారం అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

## చెరువులో పడి యువకుడి మృతి



మిర్యాలగూడ, ఏప్రిల్ 26,( ప్రజాజ్యోతి ): మేతకు వెళ్లిన గేదే ల కొరకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం బి. అన్నారం గ్రామానికి చెందిన బొలిశెట్టి ప్రభాకర్(30) శనివారం సాయంత్రం మేతకు వెళ్లిన తమ గేదెలను వెతుక్కుంటూ గ్రామ శివారులో గల చెరువు వద్దకు వెళ్లి గేదెలను చూసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో గల లోతైన ప్రదేశం లోపడిపోయాడు. రాత్రి అయినప్పటికీ అతనుఇల్లుచేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం, బంధువుల ఇళ్లల్లోవిచారించినప్పటికీ అతని జాడ కనపడక పోవడంతో అతని సమాచారం కొరకు పలువురిని వాకబ్ చేసిన కుటుంబ సభ్యులు మృతుడు చెరువు వద్ద సాయంత్రం కనిపించిన విషయాన్ని తెలిసిన వ్యక్తి ఇచ్చిన సమాచారంతో రాత్రి అంతా గాలించిన ప్పటికీ సమాచారం దొరకలేదు. ఆదివారం ఉదయం స్థానిక సర్పంచ్ భర్త సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో చెరువులో వెతకగా మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. అవివాహితుడైన ప్రభాకర్ మృతి పై మృతుడి తల్లి బొలిశెట్టి లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై -2 అమరవరపు సైదులు తెలిపారు.

## ఘనంగా శ్రీ వాసవి అమ్మవారి జయంతి వేడుకలు

రాజాపేట, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ) శ్రీ వాసవి అమ్మవారి జయంతి కార్యక్రమం ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా జరిగింది. రాజాపేట మండలం రఘునాథపురం, యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్ లో ఈ కార్యక్రమం జరిగింది. శ్రీ వాసవి అమ్మవారి ప్రతిష్ట మూర్తికి పంచామృత అభిషేకాలు జరిగాయి. అనంతరం నూతన వస్త్ర అలంకరణ, మంగళ హారతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బెజగం వెంకట నరసయ్య, సువర్ణ పుణ్య దంపతులు, యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు. విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్ర పండుగ గుర్తించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.



## బసంతాపురంలో బంగారం మైసమ్మ తల్లి పండుగ....

### గుడి నిర్మాణ దాత ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి....

రాజాపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం బసంత పురం గ్రామం లో రజక కులస్తుల బంగారు మైసమ్మ తల్లి పండుగ ఆదివారం జరిగింది. ముఖ్య అతిథి గా గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తి రెడ్డి హాజరయ్యారు. గుడి నిర్మాణం కి ఎంబీర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి గుడి నిర్మాణం కి అయిన పూర్తి ఖర్చు భరించి గుడి నిర్మాణం చేపట్టారు. ఈ బంగారు మైసమ్మ తల్లి పండుగకి బసంతపురం గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తి రెడ్డి, ఉప సర్పంచ్ గుళ్ళపల్లి రాజు గౌడ్,వార్డ్ మెంబర్లు 1వ వార్డ్ సభ్యులు మాధవి సురేష్,2వ వార్డ్ సభ్యులు కవిత బాలకృష్ణ,3వ వార్డ్ సభ్యులు ముల్కలపల్లి రమేష్,5వ వార్డ్ సభ్యులు మెండు ఉపేందర్ రెడ్డి గారు 6వ వార్డ్ సభ్యులు రాములమ్మ రామకోటి, ఎంబీర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి, రజక కుల పెద్దలు రజక కులస్తులు పాల్గొని బంగారు మైసమ్మ తల్లి ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, సామూహిక భోజనాలలో పాల్గొన్నారు. గుడి నిర్మాణ దాత నిండు భాస్కర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.

## ఎండను లెక్కచేయని రైతన్నలు... దేశానికి ఆహారం అందించే నిశ్శబ్ద యోధులు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):**

దేశానికి అన్నంపెట్టే రైతన్నలు ఈ మండు ఎండల్లో జీవనాన్ని నిలబెట్టే పోరాటంలో నిమగ్నమయ్యారు. నిప్పుల్లా మండే భూమిపై, తలపై మండే సూర్యుడిని ఎదుర్కొంటూ ఎండనక శ్రమిస్తూ పంటలను కాపాడుకుంటూ వ్యవసాయ పనుల్లో కొనసాగుతున్నారు. ప్రతి చెమట చుక్క వెనుక ఒక కుటుంబ భవిష్యత్తు దాగి ఉండగా, ఆ బాధను భరిస్తూ రైతులు పొలాల్లోనే నిలబడుతున్నారు. తీవ్రమైన ఉష్ణోగ్రతలు శరీరాన్ని దహనం చేస్తున్నా, సాగు ఇబ్బందులు ఎదురైనా రైతులు వెనక్కి తగ్గడం లేదు. పగటి వేడి అధికంగా ఉన్నా ధాన్యం సంరక్షణ పనులను కొనసాగిస్తున్నారు. ఇంటి గుమ్మం దాటి బయటికి రావడమే కష్టంగా మారిన ఈ ఎండల కాలంలో కూడా, పండించిన పంట ఒక్క గింజ కూడా నష్టపోకూడదనే తపనతో రైతులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. “మనం కష్టపడితేనే దేశం తింటుంది”



అనే నమ్మకంతో రైతన్నలు తమ బాధను మాటల్లో చెప్పకుండా మౌనంగా భరిస్తూ వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. కనిపించని యోధులుగా వారు నిలుస్తూ, వారి చెమటే దేశానికి ఆహారంగా మారుతోంది. మీ సేవకు సలామ్ రైతన్న.



# ముకుందాపురంలో నాణ్యత లేని సీసీరోడ్ల నిర్మాణం..

## -ముకుందాపురంలోని సీసీ రోడ్లు

నిడమానూరు, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):మండలాభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నుండి భారీగా కోటి రూపాయలు సి ఆర్ ఆర్ నిధులు మంజూరు అయినా విషయం పాఠకులకు విదితమే.నిడమనూరు మండలంలోని





ఎమ్మెల్యే కోటి రూపాయలు సి ఆర్ ఆర్ నిధులు మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం అవుతుండడం ప్రజలను కలవరపెడుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు కోసం సి ఆర్ ఆర్ నిధులు మంజూరు చేశారు.ముకుందాపురంలో

మండలంలోని ముకుందా పురంలో మొదట సీసీ రోడ్లు నాసిరకంగా నిర్మాణ పనులు చేపట్టినారు. మూడు,నాలుగు రోజుల క్రితం మండలంలోని ముంకుందాపురం గ్రామ కొత్త కాలనీలో సిమెంటు రోడ్లలో కంకర తేలడం... పెక్కలు లేవడంతో మధ్యమధ్యలో గుంతలు పడడం చూసి, ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. దాదాపుగా ముకుందాపురం గ్రామంలో రూ.30 లక్షలు ప్రజాధనం రోడ్డుపాలు చేశారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ నాసిరకం పనులకు కారణం కాంట్రాక్టర్లా.. లేక ప్రజా ప్రతినిధులా అని ఆరా తీస్తున్నారు. ఇప్పుడు వేసిన రోడ్లే ఇలా ఉంటే.. భవిష్యత్తులో వచ్చే వర్షాకాలం నాటికి ఈ రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో .. అసలు రోడ్డు కనిపిస్తుందా.. అని చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజల ఆవేదన మేరకు ఎమ్మెల్యే రోడ్డు పరిస్థితిని మళ్ళీ సంబంధిత అధికారులతో పరిశీలించి, నిర్లక్ష్యం ఎవరిదో వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు





# ఉచిత కంటివైద్య శిబిరం



**పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను దగ్గర చేయాలనే ఉద్దేశంతోనే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని సింగారెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఒగ్గు కిరణ్ అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ లో సూర్యాపేట మ్యాక్స్ విజన్ ఐ కేర్ వారి సౌజన్యంతో, గ్రామ పెద్దలు రౌతు మదన్ మోహన్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామంలోని సామాన్యులకు కంటి చూపు సమస్యలు రాకూడదనే లక్ష్యంతో ఈ పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు.ఈ శిబిరంలో డి ఆప్తో రావుల అనిల్ కుమార్, సిబ్బంది కర్నాటి ఉదయ్,పాక నరేష్ కలిసి మొత్తం యాభై మందికి అత్యాధునిక కంప్యూటర్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. బాధితుల్లో అవసరమైన పది మందికి కళ్లద్దాలను అందజేశామని, మరో పదిమందిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి పంపనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొండేటి పవన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి చెందిన యువతికి ఎమ్మెల్యే చేయూత

## 8వ వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం

చిట్యాల ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల పట్టణంలో పేద కుటుంబానికి చెందిన యువతికి వివాహం సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ కార్యకర్త ఎండి గౌస్ కుమార్తె పెళ్లికి రూ.10 వేల రూపాయలు సహాయాన్ని మంజూరు చేశారు. ఈ సహాయాన్ని 8వ వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ చేతుల మీదుగా అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక



స్థాయిలో ప్రజల సమస్యలకు దగ్గరగా ఉంటూ సేవలు అందిస్తున్న కౌన్సిలర్ కుక్కల మోహన్ పాత్రను ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల పరమేష్, బొబ్బల రామ్ రెడ్డి, జిట్టా రవి, ఎస్.కే ఇబ్రహీం, ఎస్.కే ముబీన్, రుద్రవరం లింగస్వామి, ఇమ్రాన్, ఎస్. కే ఫరీద్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే చేసిన సహాయాన్ని అభినందించారు.